క్లుప్తంగా

రామ మందిరంలో శాంతి కల్యాణం



బంటుమిల్లి: అముదాలపల్లి పంచాయతీ శివారు మద్దేటిపల్లిలోని శ్రీరామమందిరంలో గురువారం వార్షిక శాంతికల్యాణం వైభవంగా నిర్వహించారు. పండితులు వీరుభొట్ల సత్యనారాయణ వేద మంత్రాల మధ్య ప్రసన్నకుమార్ దంపతుల దీక్ష ధారణలతో కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



కోనేరుసెంటర్: లెర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఐపీ) లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఉపకులపతి ఆచార్య జి.జ్ఞాన మణి గురువారం ప్రశంసా పత్రాలను అందజేశారు. యూనిసెఫ్ అనుబంధ సమగ్ర శిక్ష సంస్థ సహకారంతో ఏపీ ఉన్నత విద్యా మండలి, బీసీడీఈ సంయుక్తంగా నిర్వహించిన ఎల్ఐపీ కార్యక్రమంలో శిక్షణ పొందిన తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రశంసా పత్రాలను గురువారం వీసీ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య శోభన్‌బాబు, విశ్వవిద్యాలయ బోర్డు ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బీసీడీఈ) సమన్వయకర్త డాక్టర్ ఎం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలి



మచిలీపట్నంటౌన్: క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా సూచించారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ క్రీడా మైదానంలో జరుగుతున్న రీజినల్ క్యాంప్ కార్యక్రమం గురువారంతో ముగిసింది. డీఈఓ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దేశ భక్తి కూడా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మూడవ సోపెన్‌కు 39 మంది, రాజ్య పురస్కార్‌కు 26 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ కార్యదర్శి లలిత మోహన్, డీవైఈవో శేఖర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి
జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక



గూడూరు: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పిలుపునిచ్చారు. ప్రజాదీవెన యాత్రలో భాగంగా గురువారం గూడూరు మండలంలోని కప్పలదొడ్డిపాలెం, ఆకులమన్నాడు, రాముడుపేట, నారికేడాలపాలెం, తుమ్మలపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడాలన్నదే ఏకైక లక్ష్యంతో జగనన్న గడచిన ఐదేళ్ల పాలన సాగిందన్నారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో అనేక పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత చెత్తబుట్టల్లో వేసేవారన్నారు. కానీ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించిన జగనన్న ఇచ్చిన ప్రతిహామీని తు.చ. తప్పకుండా అమలు చేశారన్నారు. కరోనా వంటి విపత్తులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదేలైనా సంక్షేమ పథకాలు మాత్రం ఆగలేదన్నారు.

రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకే

బందరు పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, పెడన అసెంబ్లీ అభ్యర్థిగా ఉప్పాల రామును బలపర్చాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక ప్రజలను అభ్యర్థించారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టాలంటే మన పార్టీకి చెందిన అభ్యర్థి పార్లమెంటులో గళం వినిపించాల్సి ఉంటుందన్నారు. మన ఎమ్మెల్యేగా ఉప్పాల రామును గెలిపించడం ద్వారా స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, ఆర్బీకే చైర్మన్ ఫైజల్ రహ్మాన్, ఎంపీటీసీ సభ్యుడు కొళ్ల లక్ష్మణరావు, పార్టీ అధ్యక్షుడు పర్లం పెదబాబు, నాయకులు బీరం రాజా, ఎజ్జు వెంకయ్య, అవినాష్ పాల్గొన్నారు.

తప్పని ఇక్కట్లు



బందరు బ్యాంకులో వేచి ఉన్న పింఛనర్లు

- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద పెన్షనర్ల అవస్థలు
- ఖాతాలు వాడుకలో లేక ఇబ్బందులు

మచిలీపట్నంటౌన్: సామాజిక పింఛన్‌దారులైన అవ్వాతాతలకు ఈ నెలలోనూ పెన్షన్ కష్టాలు తప్పలేదు. చంద్రబాబు అండ్ కో బ్యాచ్ చేసిన ఫిర్యాదుతో వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశాలిచ్చింది. దీంతో గత నెలలో అనేక మంది ఇబ్బంది పడ్డారు. ఈ నెలలో కూడా వారికి అవస్థలు తప్పలేదు. బ్యాంకు ఖాతాల్లో పింఛన్ వేయడంతో గురువారం పలు బ్యాంకుల వద్ద పింఛన్లు పడిగాపులు కాశారు. అధిక ఎండలో సైతం రెండు, మూడు కిలోమీటర్ల దూరాన ఉన్న బ్యాంకులకు ఆటోలు, ఇతర వాహనాలపై ఇబ్బంది పడుతూ చేరుకున్నా బ్యాంకులో ఎదురైనా లావాదేవీల ఇబ్బందులతో కూడా తిప్పలు తప్పలేదు. కొంత మంది వృద్ధులకు ఎకౌంట్లు వాడుకలో లేవని, ఆధార్ లింక్ కాలేదనే కారణాలతో బ్యాంక్‌లలో చెప్పటంతో వీటిని సరి చేయించుకునేందుకు వృద్ధులు ఉదయం నుంచి గంటల తరబడి బ్యాంకులో క్యూలో నిలబడాల్సి వచ్చింది. ఇంటి వద్దే పింఛన్ పంపిణీ లేకపోవటంతో క్యూలైన్‌లో నిలబడ్డ వృద్ధులు నీరసించారు. అన్నీ సక్రమంగా ఉంటే బ్యాంక్ బయట ఉన్న సర్వీస్ ప్రొవైడర్ వద్ద పింఛన్ తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.

13,840 మందికి బ్యాంకుల్లో జమ

మచిలీపట్నంలో 19,057 మంది పెన్షనర్లు ఉండగా వీరిలో 13,840 మందికి వారి ఖాతాల్లో సొమ్ము జమ చేశారు. మిగిలిన 5,217 మందికి ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది.

చల్లపల్లి: చల్లపల్లిలో వాణిజ్య బ్యాంకులు, బ్యాంకు సేవా కేంద్రాల వద్ద లబ్ధిదారులు గంటల తరబడి వేచి ఉండి పింఛన్లు తీసుకోవాల్సి వచ్చింది.

బంటుమిల్లి: బంటుమిల్లి, పెదతుమ్మిడి, ముంజులూరు గ్రామాల్లోని జాతీయ బ్యాంకుల వద్ద ఉదయం నుంచి పడిగాపులు పడ్డారు. ఐదేళ్ల తర్వాత పింఛనర్లు బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతూ టీడీపీ తీరుతో అవస్థలు ఏర్పడ్డాయని వ్యాఖ్యానించారు. వారు అవస్థలు పడటంతో సీఐటీయూ కార్మిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

నాగాయలంక: నాగాయలంక యూనియన్ బ్యాంకు(ఆంధ్రా బ్యాంకు)లో భారీగా రద్దీ ఏర్పడటంతో వృద్ధులు సొమ్ము తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బ్యాంకులు రద్దీగా మారడంతో అనేక మంది వృద్ధులు తమకెందుకు ఈ తిప్పలు తెచ్చారని చంద్రబాబును తిట్టుకోవడం, శాపనార్థాలు పెడుతూ కన్నీటి పర్యంతమయ్యారు.

ఘంటసాల: ఘంటసాలలోని గ్రామ సచివాలయం 1, 2 పరిధిలోని పెన్షనర్లతో పాటు పరిసర ప్రాంతాల్లోని పెన్షనర్లు బ్యాంకుల వద్ద, సచివాలయాల వద్ద గురువారం పడిగాపులు పడ్డారు. కొంతమంది ఖాతాలో నగదు పడలేదని ఆందోళన చెందుతూ ఎవరిని అడగాలో తెలీక అయోమయంలో పడ్డారు. దీంతో ఆగ్రహం చెందిన పలువురు పెన్షనర్లు చంద్రబాబు అండ్ కోపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్షాలకు ఓటుతో బుద్ధి చెబుతాం. జూలైలో జగన్ ప్రభుత్వం వస్తుంది మరలా మన పెన్షన్లు ఇంటికే వస్తాయిలే అంటు అవ్వాతాతలు పేర్కొనడం కొసమెరుపు.

ఖాతా పనిచేయకపోవడంతో ఇబ్బంది పడ్డా



తన ఖాతా పనిచేయకపోవటంతో డబ్బులు తీసుకునేందుకు ఇబ్బందులు పడ్డా. ఉదయం వచ్చినా డబ్బులు తీసుకునేందుకు మధ్యాహ్నం అయ్యింది. పని చేయని ఖాతాలో కాకుండా తన వితంతు పింఛను డబ్బులు డ్వాక్రా సంఘానికి సంబంధించిన రన్నింగ్‌లో ఉన్న పాస్ బుక్ ద్వారా తీసుకున్నాను.

– సత్యవతి, బలరామునిపేట

ఇబ్బంది పెట్టడం చంద్రబాబుకు సబబా



ఎన్నికల సమయంలో తనలాంటి వృద్ధులను బ్యాంకులకు వచ్చి మరీ పింఛన్లు తీసుకునేలా చేయటం చంద్రబాబుకు సబబా. ప్రతి నెలా ఇంటి వద్ద వలంటీర్లు పింఛను ఇస్తుంటే ఎంతో ఆనందపడ్డాం. ఎన్నికల నిబంధనల పేరుతో తమను ఇబ్బంది పెట్టడం చంద్రబాబుకు ఎంత వరకు సమంజసం.

– లక్ష్మి, నిజాంపేట

ఈ పాపం చంద్రబాబుదే..!

- పెన్షన్ కోసం తప్పని పడిగాపులు
- బ్యాంకులు, కస్టమర్ పాయింట్ల వద్ద బారులు తీరిన పెన్షనర్లు



కోడూరు యూనియన్ బ్యాంకు లోపల పండుటాకుల కష్టాలు

కోడూరు: కోడి కూయక ముందే.. వానొచ్చినా.. వరదొచ్చినా.. ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా గాని ఠంచన్‌గా ఒకటో తేదీనే పింఛన్ సొమ్ము అందుకొనే పెన్షన్‌దారులకు చంద్రబాబు పుణ్యమా అంటూ బాధలు తప్పడం లేదు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధులుగా పని చేసిన వలంటీర్లు పెన్షన్ పంపిణీ చేయకుండా ఉండేందుకు టీడీపీ నేత చంద్రబాబు, జనసేన నేత పవన్‌కల్యాణ్ కుటిల రాజకీయాల కారణంగా నేడు పెన్షనర్లు పడరాని పాట్లు పడుతున్నారు. మే నెలకు సంబంధించిన పెన్షన్ నగదును డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. మండలంలోని 13 పంచాయతీలకు సంబంధించి 7413మంది పెన్షన్‌దారులు ఉండగా, వీరిలో 2360మంది వృద్ధులు, దివ్యాంగులు ఉండడంతో వీరికి సచివాలయ సిబ్బంది ఒకటవ తేదీ ఇళ్ల వద్దే పెన్షన్‌ను అందించారు. మిలిగిన 5053మందికి బ్యాంకు ఖాతాల్లో నగదును జమ చేయగా, గురువారం ఆ నగదును తీసుకొనేందుకు పెన్షన్‌దారులు బ్యాంకుల వద్ద బారులు తీరారు. ఉదయం 8గంటల నుంచే బ్యాంకులు, ప్రయివేటు కస్టమర్ ప్లాయింట్ల వద్ద నగదు కోసం పడిగాపులు పడ్డారు. మండుటెండలో పండుటాకులు విలవిలలాడిపోయారు. ప్రతి నెల ఒకటవ తేదీన వలంటీర్లు ఇంటికే వచ్చి పెన్షన్ అందించేవారని, చంద్రబాబు కుట్ర కారణంగా తమకు ఈ పడిగాపులు తప్పడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు.

మూడు కిలోమీటర్లు వచ్చాను



మాది ఘంటసాల మండలం చిలకలపూడి ఎస్సీ కాలనీ. నాకు 75 ఏళ్లు. ఈ వయస్సులో పెన్షన్ కోసం మూడు కిలోమీటర్లు పైగా రావాల్సి వచ్చింది. అదే వలంటీర్ వ్యవస్థ ఉంటే నాకు తెల్లవారుజామునే వారు తాతా పెన్షన్ డబ్బులు అంటూ చేతిలో పెట్టేవారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే వస్తాడు.. మాకు వలంటీర్ల ద్వారా ఇంటికే పెన్షన్ వస్తుంది.

–కాకుళ్ల పూర్ణచంద్రరావు, చిలకలపూడి, ఎస్సీ కాలనీ, ఘంటసాల మండలం

హోం ఓటింగ్ బాధ్యతగా నిర్వహించాలి

చల్లపల్లి: హోం ఓటింగ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గురువారం సాయంత్రం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డలో పీడబ్ల్యూడీ ఓటర్ గొరిపర్తి బుజ్జి ఇంటి వద్ద హోం ఓటింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో హోం ఓటింగ్ సౌకర్యానికి 407 మంది ఓటర్లు అర్హత కలిగి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ ఏఆర్ఓ, తహసీల్దార్ బి.సుమతి, పీఓలు జయంతి, వై.శ్రీనివాస్, మైక్రో అబ్జర్వర్ కె.సురేంద్రబాబు పాల్గొన్నారు.



పుచ్చగడ్డలో హోం ఓటింగ్ పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

గూడూరులో ..

గూడూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గూడూరు మండలంలో హోం ఓటింగ్ ప్రక్రియ గురువారం పారంభమైంది. 85ఏళ్లు పైబడిన వృద్ధులు, మంచం మీద నుంచి లేవలేని దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ సౌలభ్యాన్ని కల్పించింది. దీనిలో భాగంగా గూడూరు మండలంలో 53 మంది ఓటర్లు హోం ఓటింగ్‌కు దరఖాస్తు కున్నారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక మొబైల్ వ్యాన్ ద్వారా పోలింగ్ అధికారులను ఆయా ఓటర్ల ఇంటికి పంపించి పోస్టల్ బ్యాలెట్ రూపంలో పోలింగ్ నిర్వహించారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద హోం ఓటింగ్ మొబైల్ వ్యాన్‌ను తహసీల్దారు ఎస్.ఎస్.శాంతి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు వీడియో చిత్రీకరణ చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.



గూడూరులో తహసీల్దారు కార్యాలయం వద్ద హోం ఓటింగ్ మొబైల్ వ్యానును ప్రారంభిస్తున్న తహసీల్దారు శాంతి

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

వైఎస్సార్ సీపీ పెడన అభ్యర్థి ఉప్పాల రమేష్(రాము)

పెడన: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించే బాధ్యతను మీ బిడ్డ ఉప్పాల రమేష్(రాము) తీసుకుంటున్నాడని విజయీభవ యాత్రలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము అన్నారు. మండల పరిధిలోని నిడమర్రు, గరికపూడి, మాట్లం, కృత్తివెన్ను, సీతనపల్లి, నీలిపూడి, కొమళ్లపూడి, చెరుకుమిల్లి, యండపల్లి గ్రామ పంచాయతీల్లో గురువారం విజయీభవ యాత్ర నిర్వహించారు. దీనిలో భాగంగా అడుగడున ప్రజల నుంచి రాముకు అపూర్వ ఆదరణ లభించింది. ఈ సందర్భంగా మాట్లాం గ్రామంలో తాగునీటి సమస్యపై రాము మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి చెరువు తవ్వకానికి కొందరు వ్యక్తులు అడ్డుపడుతున్నారని, ఏది ఏమైనా రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి గ్రామంలో తాగునీటి సమస్యను రూపుమాపుతానని రాము గ్రామస్తులకు రాము హామీ ఇచ్చారు. ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదించి, రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణా జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మహిళా కన్వీనర్ ఝాన్సీ, సర్పంచులు నాగార్జున, రాజు, సునీత, సతీష్, ప్రబోజీ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



కృత్తివెన్నులో ప్రసంగిస్తున్న ఉప్పాల రమేష్(రాము)

గూడూరులో ఎస్ఈబీ దాడులు

గూడూరు: మండలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లో రామానుజవత్ర్లపల్లి గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. అతని నుంచి బెల్లపుఊట 400 లీటర్లు, 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. మచిలీపట్నం సీఐ జి.సత్యనారాయణ, ఎస్సైలు సీహెచ్.స్వామిరెడ్డి, జి.రాజేష్ సిబ్బందితో దాడులు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించుకోండి
బందరు కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు

మచిలీపట్నంటౌన్: నగర ప్రజలు వారి సమస్యలను ప్రజావాణి విభాగానికి ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. తాగునీటి, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఆక్రమణలు తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

రోజూ ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ప్రజావాణి విభాగానికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. సెల్ నంబర్ 98499 07989, ల్యాండ్ లైన్ నంబర్ 08672 227700కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. స్వయంగా వచ్చి వినతి పత్రాలు ఇవ్వవచ్చని, ఫిర్యాదు నమోదు చేయించుకోవచ్చునని కమిషనర్ బాపిరాజు సూచించారు.సెలవు దినాల్లో కూడా ప్రజావాణి విభాగం పని చేస్తుందని తెలిపారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ పాలన

మాజేరు(చల్లపల్లి): నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక ప్రగతికి అనువైన సంక్షేమ పథకాలు అందించడం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు తనయుడు సింహాద్రి రామ్‌చరణ్ అన్నారు. గురువారం రాత్రి చల్లపల్లి మండలం పాతమాజేరులో ఎన్నికల ప్రచారం, పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రామ్‌చరణ్ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన రెండు ఓట్లు సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును, అవనిగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొ్లేపల్లి లక్ష్మీనారాయణ, తమ్ము మనోజ్, అరజా శివశంకర్, వెనిగళ్ల తారక జగదీష్ పాల్గొన్నారు.

హుషారుగా ఎన్నికల ప్రచారం

కోడూరు: వైఎస్సార్ సీపీ మండల నేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం కోడూరు, చుట్టూ పక్కల గ్రామాల్లో ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్‌బాబు, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖరరావు గెలిపించాలంటూ పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సత్యనారాయణ, మండల కన్వీనర్ మాధవరావు, పద్మావతి వరప్రసాద్, బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

నాగాయలంక: ప్రజా సంక్షేమ పథకాలు నూరు శాతం అమలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దేశంలోని అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు చెప్పారు. ఆయన నేతృత్వంలో పార్టీ అవనిగడ్డ అభ్యర్థిసింహాద్రి రమేష్ బాబు పర్యవేక్షణలో మండల కేంద్రం నాగాయలంకలో గురువారం ఎన్నికల ప్రచారం జోరుగా హుషారుగా నిర్వహించారు. మద్ది వెంకటనారాయణ (చిన్నారి), తోట సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

వైఎస్సార్ సీపీ బందరు అభ్యర్థి పేర్ని కిట్టు

మచిలీపట్నం టౌన్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ బందరు అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కిట్టు అన్నారు. పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) గురువారం నగరంలో నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆరో డివిజన్ నుంచి 15వ డివిజన్ వరకు రోడ్ షోను భారీ స్థాయిలో నిర్వహించారు. దారి పొడవునా పార్టీ నాయకులు, కార్యకర్తలు గజ మాలలు, పూల మాలలు వేస్తూ, మంగళ హారతులు ఇస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో మీ విజయం తథ్యమంటూ కిట్టును ఆశీర్వదించారు. పేర్ని కిట్టు రోడ్ షో ముందు భాగాన నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు ప్రచార రథం నుంచి ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన తనతో పాటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



బందరులో జరిగిన రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న పేర్ని కిట్టు

బందరులో జోరుగా ఎన్నికల ప్రచారం

మచిలీపట్నం టౌన్: నగరంలో గురువారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. పలు డివిజన్‌లలో ఆ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)లను గెలిపించాలని కోరుతూ ముస్లిం మైనారిటీ విభాగం నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ అచ్చేబా, అర్బన్‌బ్యాంక్ డైరెక్టర్ ఎండీ సద్‌రుద్దీన్‌ఖురేషిల ఆధ్వర్యంలో ముస్లింలు నివసించే 28వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నాయకులు పర్యటించారు. ప్రచారంలో మార్కెట్ యార్డు డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగ నాయకులు షేక్ మహ్మద్ సాహెబ్, మహ్మద్ రఫీ, అన్వర్ హుస్సేన్, బాషు, షర్ఫూన్‌ఖాన్, నజాఫ్అలీ, యూనస్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఇస్తున్న సలార్‌దాదా, అచ్చేబా తదితరులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చోడవరం ఎస్సీ, బీసీలు

ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు సమక్షంలో చేరిన 50 కుటుంబాలు

నాగాయలంక: స్థానిక చోడవరం గ్రామంలో టీడీపీ–జనసేన పార్టీలకు చెందిన 50 కుటుంబాల ఎస్సీ, బీసీ ముఖ్యులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వారందరకీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రముఖులు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జగనన్నే ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు గెలుపునకు సంపూర్ణ కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగాయలంక: పర్రచివర శివారు పుల్లయ్యగారి దిబ్బ గ్రామానికి చెందిన 25 బీసీ కుటుంబాలు టీడీపీ నుంచి ముఖ్యులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు.

స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన చేరికల కార్యక్రమంలో వారందరకీ అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పుల్లయ్యగారి దిబ్బ ప్రముఖులు ఆరేవరపు శ్రీనివాసరావు, ఆరేవరపు నాగేశ్వరరావు, సుబ్బారావు, దేవనబోయిన నాగేశ్వరరావు, వాడపల్లి మాధవరావు(నాగాయలంక–తిప్పాలెం)ల నేతృత్వంలో చేరికలు జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు, మద్ది చిన్నారి, బీసాబత్తుని ప్రసాద్, తోట కృష్ణ, చోడిశెట్టి మాణిక్యాలరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ, జనసేన శ్రేణులను పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు తదితరులు



వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమేష్‌బాబు

సకుటుంబ సమేతంగా..



ఉల్లిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న రమేష్‌బాబు తనయుడు వికాస్, కుమార్తె నిశ్చల, అల్లుడు గంగాధర్

కోడూరు: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు గెలుపును కాంక్షిస్తూ కుటుంబసభ్యులు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం మండలంలోని ఉల్లిపాలెం గ్రామంలో సకుటుంబ సపరివార సమేతంగా ప్రచారంలో పాల్గొన్నారు. రమేష్‌బాబు తనయుడు సింహాద్రి వికాస్, కుమార్తె నిశ్చల, అల్లుడు డాక్టర్ గంగాధర్ రాయుడులు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. కరపత్రాలు పంపిణీ చేసి తన తండ్రిని ఎమ్మెల్యేగా, డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరరావు ఎంపీగా గెలిపించాలని కోరారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ కటకం కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: మండల పరిధిలోని తిప్పపాలెం, రామకోటిపురం, కొత్తపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కుమార్తెలు ఉజ్వల, నిశ్చల, మేనల్లుడు డాక్టర్ గంగాధర్ ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, అవనిగడ్డ, పులిగడ్డ సర్పంచ్‌లు గొరుముచ్చు ఉమా, దాసరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.